వెళ్లి రావయ్యా బొజ్జ గణపయ్య

హుజూరాబాద్: తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపతి విగ్రహాల నిమజ్జనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి కొత్తపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద నిమజ్జనం చేశారు. డీజే పాటలు డ్యాన్స్‌లతో హోరెత్తించారు.

ఇల్లందకుంట: మండలంలోని గణనాథులను గంగమ్మ ఒడికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విగ్రహాల శోభాయాత్ర వైభవంగా నిర్వహించి నిమజ్జనం చేశారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో గణనాథుని నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఊరేగింపులో భక్తుల కోలాటం ఆకట్టుకుంది. పట్టణంలోని విజ్ఞాన్ యూత్ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట నిర్వహించగా ముస్లిం యువకుడు దక్కించుకున్నాడు.

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను చెరువు, వాగు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

గంగాధర: ఊరూరా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను డీజే చప్పుళ్ల మధ్య నిమజ్జనానికి తరలించారు. నవరాత్రులు పూజలందుకున్న వినాయకుడి లడ్డూకు వేలంపాట నిర్వహించారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడి విగ్రహాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోనేరులో నిమజ్జనం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శేషం మురళీధరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని కరీంపేట గ్రామంలో చిన్నారులు సైకిల్‌పై విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. వినాయక సెలవిక అంటూ నిమజ్జనం చేశారు.

చొప్పదండి: పట్టణంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ చౌరాస్తాలో వినాయకులకు స్వాగతం పలికారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు నిమజ్జన స్థలంలో విగ్రహాలకు స్వాగతం పలికి నిమజ్జనం చేశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, పెరుమాండ్ల గంగయ్యగౌడ్ పాల్గొన్నారు.


చొప్పదండి: నిమజ్జనోత్సవానికి స్వాగతం పలుకుతున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు


సైదాపూర్: వెన్కెపల్లిలో భక్తుల పూజలు


హుజూరాబాద్‌లో గణేశ్ శోభాయాత్రలో మహిళల కోలాటం


జమ్మికుంట: నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది


ఇల్లందకుంటలో భజనలతో ఊరేగింపు


తిమ్మాపూర్: పోరండ్లలో వినాయకుడికి మహిళల మంగళహారతులు


మానకొండూర్: శ్రీనివాస్‌నగర్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో యువకులు


గంగాధరలో నిమజ్జన ఊరేగింపు


లడ్డు దక్కించుకున్న ముస్లిం యువకుడు


శంకరపట్నం: కరీంపేటలో సైకిల్‌పై...


శంకరపట్నం: మత్స్యగిరీంద్రస్వామి కోనేరులో..



ఇల్లందకుంట: శ్రీరాములపల్లి గ్రామ పరిధిలోని గొలుసుకట్టు కాలువ అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకు గురైంది. హుజూరాబాద్ మండలం చెల్పూర్ నుంచి పలు గ్రామాల గుండా ప్రవహించే కాలువ ఎక్కడికక్కడ కబ్జాకు గురికావడంతోపాటు పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో పైనుంచి వచ్చే వరదనీరు సాఫీగా వెళ్లడానికి అడ్డంకి ఏర్పడుతోంది. శ్రీరాములపల్లిలో కాలువ కట్ట తెగే ప్రమాదం ఉంది. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
టి. నవీన్, ఇరిగేషన్ ఏఈ, డీబీఎం 3 , సెల్ నంబర్ : 95738 69029

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

రామడుగు: సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొక్కెరకుంట గ్రామానికి చెందిన సైబర్ సత్యాగ్రహ తెలుగు రాష్ట్రాల కన్వీనర్, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ ఆధ్వర్యంలో రూపొందించిన సరైన అవగాహనే సైబర్ నేరాలకు నివారణ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. డిజిటల్ యుగంలో చిన్న పొరపాటే పెద్ద నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని, గ్రామా గ్రామాన, ప్రతి పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి వేముండ్ల కుమార్, జేరిపోతుల పోచయ్య, నర్సయ్య, గజ్జెల నవీన్‌కుమార్, అజయ్, చందు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు

హుజూరాబాద్: పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులకు ఊరట కలిగేలా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసుకోవడం పట్ల బీజేపీ నాయకులు పట్టణంలో శుక్రవారం సంబరాలు జరిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, జీఎస్టీ తగ్గింపుతో లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తూర్పాటి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, రావుల వేణు, గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, ఎండీ.అజార్, సబ్బని రమేశ్, యాంసాని శశిధర్, బొరగాల సారయ్య, నరాల రాజశేఖర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీచర్లకు సన్మానం


సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యాయులు భర్కత్ అలీ, నేరెళ్ల అజయ్, దాసరి అజయ్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక మార్కెట్‌లో గ్రామస్తులకు క్లాత్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి పాకాల రాములు, ప్రతినిధులు గొడుగు అంజియాదవ్, కర్ర శ్యాం సుందర్‌రెడ్డి, ముదుగంటి చంద్రశేఖర్‌రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి పలువురు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం



జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకొని ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి స్వామివారికి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక ప్రార్థనలు



జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ దర్గాలో మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని ముస్లింలు మిలాద్ ఉన్ నబి పండుగ శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. దర్గాలో మత గురువు సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్, ఉపాధ్యక్షుడు తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్‌అష్రఫ్, సయుక్త కార్యదర్శి నయిమొద్దీన్, సభ్యులు అబ్బాస్, సర్వర్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓనం.. సందడి

- మన ప్రాంతంలో ఘనంగా నిర్వహణ
- పదిరోజుల సుదీర్ఘ పండుగ
- ఆకట్టుకుంటున్న నృత్యాలు


విద్యార్థుల వేషధారణలు


హుజూరాబాద్‌లోని ఓ పాఠశాలలో ఓనం వేడుకలు

హుజూరాబాద్: వివిధ రాష్ట్రాల ప్రజలతో తెలంగాణవాసులు మమేకమవుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చాలా ఏళ్ల క్రితం హుజూరాబాద్ ప్రాంతంలో అనేక మంది కేరళ నుంచి వచ్చి ప్రైవేటు స్కూళ్లు, బేకరీలు, టీ షాపు, నర్సింగ్ తదితర సేవా రంగాల్లో స్థిరపడ్డారు. జమ్మికుంట, హుజూరాబాద్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల్లో సుమారు రెండువందలకు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులతో కేరళలోని అతిపెద్ద పండుగ ఓనంను ఘనంగా జరపుకుంటూ సందడి చేస్తున్నారు. తెలుగువారి సంక్రాంతిలా కేరళీయులకు ఓనం పండుగ ముఖ్యమైనది. ఓనం పండుగను తమదైన శైలిలో జరుపుకుంటారు. తెలుపు, బంగారు రంగు అంచు కలిగిన బట్టలు ధరించడం సంప్రదాయం. అలాగే పువ్వులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇల్లంతా పువ్వులతో అలంకరించి ఇంటి ముంగిట్లో ముగ్గులాగా రంగురంగుల పువ్వులను పేరుస్తారు. అందరు కలిసి ఒకటే అరటి ఆకులో భోజనం చేయడం పండుగ ప్రత్యేకత. పెద్ద అరటి ఆకులో ఆహారం వడ్డించి కలిసి తింటారు. వీరి భోజనంలో దాదాపు 26 రకాల ఆహారపదార్థాలు ఉంటాయి.

ఓనంలో విశిష్టత



పండుగ ప్రాముఖ్యత తెలిసేలా కళాశాల యాజమాన్యం ఓనంను నిర్వహిస్తోంది. పండుగ ప్రాముఖ్యతను వివరిస్తున్నారు, పండుగలో చాలా విశిష్టత దాగి ఉంది.

– నూనె మునీరా, హోటల్ మేనేజ్‌మెంట్ స్టూడెంట్, హుజూరాబాద్

ఆనందంగా ఉంది



సంక్రాంతి, దసరాలాగా కేరళలో ఓనం పండుగ జరుపుకుంటారని కళాశాల యాజమాన్యం అవగాహన కల్పించింది. ఓనం పండుగ నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది.

– కట్ల అక్షయ, హోటల్ మేనేజ్‌మెంట్ స్టూడెంట్, హుజూరాబాద్

పండుగకు పెద్ద చరిత్ర



ఓనం పండుగకు పెద్ద చరిత్ర ఉంది. కేరళలో వైభవంగా జరుపుకుంటారు. కేరళ టీచర్లు స్థానికంగా ఓ నం పండుగను అదే స్థాయిలో నిర్వహిస్తున్నారు. పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నాం

– గీతాషాజు, మాంటిస్సోరి హెచ్‌ఎం, హుజూరాబాద్

వేతనాలు చెల్లించాలని సమ్మె


సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది, నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట కాంట్రాక్టు సిబ్బంది సీఐటీయూ నాయకులతో కలిసి శుక్రవారం సమ్మె నిర్వహించారు. ఆరునెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేశ్ కోరారు. తక్కువ జీతం సమయానికి ఇవ్వడంలేదన్నారు. స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ నల్ల నారాయణరెడ్డి మూడు నెలల జీతం అందేలా చేస్తామని చెప్పడంతో సమ్మె విరమించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కదిరె రమేశ్, యూనియన్ నాయకులు రాజయ్య, స్వరూప, రాధ, అనిత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం కమిటీ

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామ బీసీ సంక్షేమ సంఘం కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీల్లోని దాదాపు అన్నికులాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అధ్యక్షుడిగా పెసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జీల సంపత్, యూత్ అధ్యక్షుడిగా గందె సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొల్లబత్తిని శ్రీకాంత్ ఎన్నికయ్యారని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, మండల నాయకులు మావురపు రాజు, చిట్టంపల్లి శ్రీనివాస్, కంది శ్రీనివాస్, తాళ్లపల్లి చిన్నచంద్రయ్య, గిరబోయిన శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.


అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు ఎంఈవోగా రంగనాథశర్మ



రామడుగు: రామడుగు ఎంఈవోగా రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం జీవీ రంగనాథ శర్మను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రామడుగు ఎంఈవోగా పనిచేసిన అంబటి వేణుకుమార్ ఉద్యోగవిరమణ చేయడంతో రంగనాథశర్మకు బాధ్యతలు అప్పగించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ శివారులో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గద్దపాక వాగు నుంచి అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు.

పాముకాటుతో విద్యార్థిని మృతి


దీప్షిక (ఫైల్)

చొప్పదండి: మండలంలోని వెదురుగట్టుకు చెందిన గర్వంద దీప్షిక (12)అనే విద్యార్థిని పాముకాటుతో శుక్రవారం మృతి చెందింది. పోలీసుల తెలిపిన వివరాలు.. చొప్పదండిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థిని సెలవు రోజు కావడంతో ఉదయం తండ్రి రవీందర్ నిర్వహిస్తున్న కిరాణా షాపుకు వెళ్లింది. షాపులో విషసర్పం కుడి కాలిపై కాటు వేయడంతో అక్క దర్శిక చూసి కేకలు వేసింది. నగునూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. తండ్రి రవీందర్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ నరేశ్‌రెడ్డి తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న దయానంద్‌రావు

కరీంనగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ దాగిల్ల దయానంద్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఫిలింభవన్‌లో జరిగిన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దేశంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని కోరారు. మహనీయుల కలలను నిజం చేయడానికి అందరూ కష్టపడాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకన్న, అశోక్, జిల్లా ఇంచార్జ్ బాలకిషన్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటక ప్రదర్శన





మానకొండూర్: ప్రస్తుతం జానపద కథలపై మమకారం తగ్గిపోతున్నా కొన్ని పల్లెల్లో ఆదరణ లభిస్తోంది. మండలంలోని ఖాదర్‌గూడెంలో గ్రామీణ కళాకారుల బాలనాగమ్మ చిడతల యక్షగాన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీరామ భక్తమండలి గురువు బోళ్ల కొంరెల్లి ఆధ్వర్యంలో నాటకం ప్రదర్శించారు. బాలనాగమ్మ కథను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారని గ్రామస్తులు కళాకారులను అభినందించారు.